# TELANGANA TRIBAL WELFARE RESIDENTIAL DEGREE COLLEGE (G): KHAMMAM

## DEPARTMENT OF TELUGU




**Students Study Projects**

# TTWRDC [W] KHAMMAM

# PROJECT WORK-T

TOPIC:- అలంకార శాస్త్ర పరిచయం

Acadamic year:- 2022-2023

1. N. Sravani — 645223020
2. P. Pravalika — 645223021
3. S. Vasavi — 645223025
4. T. Sneha — 645223028
5. Y. Pando — 645223029
6. A. Udayasri — 645223201
7. D. Yamuna — 645223211
8. K. Laxmi Devi — 645223214

K. Manasa

Head of the Department
Department of Telugu
TTWRDC (W), Khammam-507305



# గిరిజనుల పండుగ

## * శీత్లా భవాని పండుగ *

పండుగ : శీత్లా భవాని
రాష్ట్రం : తెలంగాణ
జిల్లా : ఖమ్మం
గ్రామం : భాగ్యనగర్ తండా

## * తీజ్ పండుగ *

పండుగ : తీజ్
రాష్ట్రం : తెలంగాణ
జిల్లా : ఖమ్మం
గ్రామం : భాగ్యనగర్ తండా

## * శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి *

పండుగ : సేవాలాల్ మహారాజ్
రాష్ట్రం : తెలంగాణ
జిల్లా : ఖమ్మం
గ్రామం : భాగ్యనగర్ తండా

# * శీత్లా భవాని పండుగ *

ప్రతి సంవత్సరం తొలకరి వర్షాలు కురిసే సమయంలో లంబాడీలు ఈ పండుగ జరుపుకుంటారు. సగ్గళ్ళ, పెసళ్ళలో బోనం చేసి ఊరిబయట వేపచెట్టు క్రింద ఏడుగురు భవానీలకు ప్రతిరూపంగా 7 రాళ్ళను పాతి వాటికి పూజలు జరుపుతారు. దీనినే "వడ్ల దాటుడు పండుగ" అని కూడా పిలుస్తారు. వర్షాకాలంలో పశువులకు ఎలాంటి రోగాలు రాకుండా ఈ పూజలు నిర్వహిస్తారు.

# తీజ్ పండుగ :-

⇒ గిరిజన సంస్కృతి, సాంప్రదాయానికి ప్రతీకగా నిలిచే తీజ్ పండుగను బంజారాలు / లంబాడీలు ఘనంగా జరుపుకుంటారు.

⇒ ఈ పండుగను "శ్రావణమాసంలో తొమ్మిది రోజులపాటు" జరుపుకొంటారు.

⇒ ఈ సందర్భంగా వర్షాలు బాగా కురిసి పంటలు సమృద్ధిగా పండాలని గిరిజనులు తమ కులదేవత సీత్లా భవాని మాతకు ప్రత్యేక పూజలు చేస్తారు.

⇒ మూగజీవాలకు ఎలాంటి బాధలు సోకకుండా చేపట్టే దాటుడు పండుగతో తీజ్ వేడుకలకు అంకురార్పణ జరుగుతుంది.

⇒ డప్పు వాయిద్యాలు, సాంప్రదాయ నృత్యాలతో లంబాడీలు సంబరాలు స్వాగతం పలుకుతారు.

⇒ గిరిజన కులదేవత అయిన సీత్లా భవానీ మాతకు పూజలు చేస్తారు. అనంతరం దేవతలకు సమర్పించిన నైవేద్యాన్ని జీవాలు, పంటపొలాలపై చల్లుతారు.

⇒ పండుగ మొదటిరోజు గోధుమ, చిరుధాన్యాలను ఒక వెదురుబుట్టలో నాన బెడతారు. పండుగ చివరి రోజైన తొమ్మిదో రోజున మొలకలెత్తిన ఆ మొలకల బుట్టను మహిళలు ఊరేగింపుగా తీసుకువెళ్ళి చెరువులో వదులుతారు

⇒ ఈ సందర్భంగా లంబాడా మహిళలు సంప్రదాయ వస్త్ర ధారణతో చేసే నృత్యాలు కనువిందు చేస్తాయి.

⇒ ఈ సందర్భంగా పెళ్ళి కాని యువతులు తమకు మంచి వరుడు రావాలని, పెళ్ళైన స్త్రీలు తమ భర్తల ఆయురారోగ్యాల కోసం మొక్కులు మొక్కుకుంటారు.

⇒ మేరమ్మ అనే పేరు మీదుగా మేక / గొర్రెలను బలి (పోతులు) ఇవ్వడం ప్రత్యేకత.

# * శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి *

⇒ ఫిబ్రవరి 15న సేవాలాల్ మహారాజ్ జయంతిని తెలంగాణ-లోని బంజారాలు పండుగలాగా జరుపుకుంటారు.

⇒ భక్తి ఉద్యమకాలంలో పుట్టిన సేవాలాల్ ప్రజల్లో ఉన్న మూఢత్వాన్ని తొలగించుటకు కొరకు, విస్తృత ప్రచారం చేసారు.

⇒ ఈ క్రమంలో నిజాం సేవాలాల్‌ను పిలిపించి సలహాలు తీసుకున్నాడు

⇒ ఆ తరువాత బంజారాలకు ఇప్పుడున్న హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌ను ఇనాంగా ఇవ్వడం, వీరి కోసం ప్రత్యేకంగా ఫర్మానా జారీ చేయడం జరిగింది. అప్ప, నెయ్యి, బెల్లంతో తయారు చేసే "భోగ్ బండార్" ఈ పండుగ ప్రత్యేకత.



# TTWRDC(W) KHAMMAM

# PROJECT WORK-TELUGU

Topic:- తెలంగాణలో సమ్మక్క సారక్క జాతర.

Aadamic year:- 2022-2023

H. No-& names:-

1. D. Yamuna → 645222208
2. G. sailaja → 645222212
3. K. Deepika → 645222215
4. P. Ruchitha → 645222222
5. B. Poojitha → 645222010
6. D. Sravani → 645222013
7. E. lalitha — 645222017

M. [signature]


Head of the Department
Department of Telugu
TTWRDC (W), Khammam-507305

K. Manasa [signature]

## సమ్మక్క సారక్క జాతర

మేడారం అనే గ్రామంలో జరిగే ఒక గిరిజన జాతర

సమ్మక్క సారలమ్మ జాతర అనేది ములుగు జిల్లా, తాడ్వాయి మండలానికి చెందిన మేడారం గ్రామంలో జరిగే ఒక గిరిజన జాతర



ఇది ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన పండుగ. ఈ జాతర తెలంగాణ రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందింది. 1) భారత దేశంలో కుంభమేళా తరువాత అత్యధికులు హాజరయ్యే పండుగ ఇదే. వివిధ రాష్ట్రాల నుంచి పది కోట్ల మందికి పైగా హాజరు అవుతారని అంచనా.

ములుగు జిల్లా కేంద్రం నుండి 44 కిలోమీటర్ల దూరంలో తాడ్వాయి మండలంలో ఉన్న మారుమూల అటవీ ప్రాంతమైన మేడారంలో దట్టమైన అడవులు, కొండ కోనల మధ్య ఈ చారిత్రాత్మకమైన జాతర జరుగుతుంది. సమస్త గిరిజన సమాజానికి దేవతలు, కష్టాలు కడతేర్చే కలియుగ దైవాలుగా, అడవుల్లో ఉన్న వారిని ఆదుకునే ఆరాధ్యదైవాలుగా, కేవలం తెలంగాణలోనే గాక అఖిల భారత దేశంలోనే వనదేవతలనే అతి పెద్ద పూజలందుకుంటున్నారు సమ్మక్క - సారలమ్మ. "దేశంలోనే అతి పెద్ద గిరిజన జాతర"గా గణతికెక్కిన మేడారం జాతర గిరిజన సాంప్రదాయ రీతుల్లో జరుగుతుంది. మన రాష్ట్రము నుండే కాకుండా పొరుగు రాష్ట్రాలైన "ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మధ్య ప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్" రాష్ట్రాల నుండి కూడా లక్షల కొద్దీ భక్తులు తండోపతండాలుగా తరలి వచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. ఈ జాతరను తెలంగాణ ప్రభుత్వం 2014లో రాష్ట్ర పండుగగా గుర్తించింది. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో 1996లో రాష్ట్ర పండుగగా అప్పటి ప్రభుత్వం గుర్తించింది.

ఎవరా సమ్మక్క - సారక్కలు?



భక్తులు సమర్పించిన చీరలు, కానుకలతో సమ్మక్క సారలమ్మ దేవతలు

నేటి జగిత్యాల జిల్లా జగిత్యాల రూరల్ మండల ప్రాంతము
-లోని పొలవాసను పాలించే గిరిజన దొర మేడరాజు
వేటకని వెళ్లినప్పుడు ఒక పుట్ట మీద కేరింతలు కొడుతూ.
సమ్మక్క - సారక్క వారికి పుట్ట మీద కనిపించే సమయంలో
చుట్టూ పులులూ, సింహాలూ ఆమెకు రక్షణగా నిలవడం చూసి
ఆమెని దైవాంశ సంభూతురాలిగా భావించేవారు. కన్యరా
సైతం ఉండిన కరువులో తమకు తోడుగా నిలిచేందుకు
వచ్చిన దేవతగా ఆమెను కొలుచుకునేవారు. సమ్మక్క
హస్తవాసి వారి సమాజాన్ని తరచూ రుజువు చేసేది. ఆమె
చేత్తో ఆకుపసరు ఇస్తే ఎలాంటి రోగమైనా ఇట్టే నయమయ్యేవా
-యేదట. ఆమెను అతని మేనల్లుడైన మేడారం పాలకుడు

పగిడిద్దరాజుకిచ్చి పెళ్ళి చేసాడు. ఈ దంపతులకు సారలమ్మ నాగులమ్మ జంపన్న అనే ముగ్గురు సంతానం కలిగారు. రాజ్య విస్తరణ కాంక్షతో కాకతీయుల ప్రభువు మొదటి ప్రతాపరుద్రుడు పాలనాపై దండెత్తాడు. ఆయన దాడికి తట్టుకోలేక మేడరాజు, మేడారం పారిపోయి అజ్ఞాతవాసం గడుపుతుంటాడు. మేడారాన్ని పాలించే కోయరాజు "పగిడిద్దరాజు" కాకతీయుల సామంతునిగా ఉంటూ కరువు కాటకాల పరిస్థితుల సామంతునిగ కారణంగా కప్పం కట్టలేకపోతాడు. కప్పం కట్టకపోవడం, మేడరాజుకు ఆశ్రయం కల్పించడం, కోయ గిరిజనులలో స్వాభిమానానికి ప్రతీకగా విప్లవ భావాలు నూరిపోసి రాజ్యాధికారాన్ని ధిక్కరిస్తున్నాడనే కారణంతో పగిడిద్దరాజుపై ఆగ్రహం చెందిన ప్రతాపరుద్రుడు, అతడిని అణచివేయడానికి తన ప్రధానమంత్రి యుగంధరుడితో సహా మాఘ శుద్ధ పౌర్ణమి రోజున మేడారంపై దండెత్తుతాడు.

సాంప్రదాయ ఆయుధాలు ధరించి పగిడిద్దరాజు, సమ్మక్క, సారక్క, నాగమ్మ, జంపన్న, గోవింద రాజులు వేర్వేరు ప్రాంతాల నుండి గెరిల్లా యుద్ధాన్ని ప్రారంభించి వీరోచితంగా పోరాటం

చేస్తారు. కాని సుశిక్షితులైన అపార కాకతీయుల సేనల ధాటికి తట్టుకోలేక మేడరాజు, పగిడిద్దరాజు, సారలమ్మ, నాగులమ్మ, గోవిందా రాజులు యుద్ధంలో మరణిస్తారు. పరాజయ వార్తను జంపన్న అవమానాన్ని తట్టుకోలేక సంపెంగ వాగులో దూకి ఆత్మహత్యకు పాల్పడినాడు. అప్పటి నుండి సంపెంగవాగు జంపన్న వాగుగా ప్రసిద్ధి చెందింది.

ఇక సమ్మక్క యుద్ధ భూమిలో కాకలు తీరిన కాకతీయుల సైన్యాన్ని ముప్పు తిప్పలు పెడుతుంది, వీరోచితంగా పోరాటం సాగించింది. గిరిజన మహిళ యుద్ధ నైపుణ్యానికి ప్రతాపరుద్రుడు ఆశ్చర్యచకితుడయ్యాడు. చివరికి శత్రువుల చేతిలో దెబ్బతిన్న సమ్మక్క రక్తపు ధారలతోనే యుద్ధ భూమి నుంచి నిష్క్రమించి చిలుకల గుట్టవైపు వెళుతూ మార్గ మధ్యంలోనే అదృశ్యమైంది. సమ్మక్కను వెదుకుతూ వెళ్లిన అనుచరు-లకు ఆమె జాడ కనిపించలేదు, కానీ ఆ ప్రాంతంలో ఒక పుట్ట దగ్గర పసుపు, కుంకుమలు గల భరిణె లభించింది. దాన్ని సమ్మక్కగా భావించి అప్పటి

ప్రతి రెండేళ్లకు ఒకసారి మాఘ శుద్ధ పౌర్ణమి రోజున సమ్మక్క జాతరను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు.

## జాతర విశేషాలు :-

జాతర మొదటి రోజున కన్నెపల్లి నుంచి సారలమ్మను గద్దెకు తీసుకువస్తారు. రెండవ రోజున చిలుకల గుట్టలో భరిణె రూపంలో ఉన్న సమ్మక్క గద్దెపై ప్రతిష్ఠిస్తారు.

(2) దేవతలు గద్దెలపై ప్రతిష్ఠించే సమయంలో భక్తులు పూనకంలో ఊగి పోతారు. మూడవ రోజున అమ్మవార్లు ఇద్దరు గద్దెలపై కొలువు తీరుతారు. నాలుగవ రోజున సాయంత్రం ఆవాహన పలికి దేవతలను ఇద్దరిని తిరిగి యుద్ధ స్థానానికి తరలిస్తారు. వంశ పారంపర్యంగా వస్తున్న గిరిజనులే పూజార్లు కావడం ఈ జాతర ప్రత్యేకత. తమ కోరికలు తీర్చమని భక్తులు అమ్మవార్లకు బంగారం (బెల్లం) నైవేద్యంగా సమర్పించుకుంటూ,

గిరిజన వ్యక్తులు కాక అనేక ప్రాంతాలకు చెందిన
ప్రజలు ఈ ఉత్సవంలో పాల్గొంటారు సుమారు కోటికి
పైగా జనం పాల్గొనే మహా గొప్ప జాతర. ఈ జాతర
ఆసియాలోనే అతి పెద్ద జాతర.

# TTWRDC [W] KHAMMAM

# PROJECT WORK-TEL

TOPIC: తెలంగాణలో జానపదం పండుగ

Acadamic year:- 2022-2023

Names & H.T.No :-

1. P. Anusha → 645224301
2. B. Kaveri → 645224305
3. B. Sanjana → 645224309
4. K. Sangeetha → 645224317
5. P. Pravalika → 645224320
6. CH. Jyothi → 64522408
7. G. Sindhu → 645224013

T.T.W.R DEGREE ... KHAMMAM

M. Joel

Head of the Department
Department of Telugu
TTWRDC (W), Khammam-507305

K. Manasa

Principal
T.T.W.R. Degree College (G
KHAMMAM 507 007



# బోనాల పండుగా

## * బోనాల పండుగ విశిష్టతలేంటో :-

భాగ్యనగరంలో బోనాల పండుగ సందడి షురూ అయింది. ఆషాఢ మాసంలో వచ్చే ఈ పండుగతో హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాలు నెలరోజుల పాటు కోలాహలంగా మారనున్నాయి. ఈ సందర్భంగా బోనాల జాతర విశిష్టతలేంటో తెలుసుకుందాం.

భాగ్యనగరంలో ప్రతి ఏటా మొట్టమొదట గోల్కొండ బోనాల పండుగ సందడి షురూ అవుతుంది. ఒకప్పుడు తెలంగాణ వ్యాప్తంగా ప్రతి ఒక్క ఊరిలో బోనాల పండుగను ఘనంగా తెలంగాణలో జరుపుకునేవారు. అందుకే ఈ బోనాల పండుగను తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించి. ప్రతి ఏటా సర్కారు ఆధ్వర్యం-లో నిర్వహిస్తూ వస్తోంది. ఈ నేపథ్యంలోనే ఈ బోనాల సంబరాలు షురూ అయ్యాయి. జగదాంబిక అమ్మవారికి గురువారం రోజున ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ

సందర్భంగా బోనాల విశిష్టం.. ఈ పండుగ ప్రాముఖ్య-లేంటో ఇప్పుడు తెలుసుకుందాం...



## గ్రామ దేవతలకు మొక్కులు:-

తెలంగాణ సంప్రదాయానికి చిహ్నమైన బోనాన్ని మహాకాళికి అంకితం చేస్తారు. బోనాల జాతర సందర్భం-గా గ్రామ దేవతలైన పోచమ్మ, ఎల్లమ్మ, మైసమ్మ, బాలమ్మ, ముత్యాలమ్మ, మహంకాళమ్మ, పెద్దమ్మలకు పసుపు కుంకుమలు, చీరసారెలు, భోజన నైవేద్యాలతో మొక్కులు చెల్లిస్తారు. తమ కుటుంబాన్ని సుఖశాంతు-లతో కాపాడాలని, తమకు ఏ ఆపద రాకుండా చూడాలని, కోరుకుంటారు. ఈ బోనాలు తెలంగాణ

రాష్ట్రంలో పాటు ఆంధ్రాలోని రాయలసీమ, కర్ణాటకలోని కొన్ని ప్రాంతాల్లోనూ జరుపుకుంటారు.

## పండుగ వెనుక రహస్యాలేంటో తెలుసా:-

### * మట్టి కుండలో :-

అన్నం, పాలు, పెరుగుతో తయారు చేసిన బోనాన్ని మట్టి కుండలో లేదా రాగి కుండలో వండి గ్రామ దేవతలకు సమర్పిస్తారు. అనంతరం బోనం కుండలను వేపాకులు, పసుపు, కుంకుమలతో అలంకరిస్తారు. కుండపైన ఓ దీపాన్ని కూడా పెడతారు. వాటిని మహిళలు నెత్తిన పెట్టుకుని... మేళ తాళాలతో, డప్పు చప్పుళ్ల మధ్య ఆలయాలకు తీసుకెళ్లి.. బోనం కుండలను నైవేద్యంగా సమర్పిస్తారు. గ్రామాల్లో దీన్ని ఊర పండుగ అని కూడా అంటారు.

### * చరిత్రను పరిశీలిస్తే:-

ఈ బోనాల పండుగను వెయ్యి సంవత్సరాల క్రితం నుంచే జరుపుకుంటున్నారు. కాకతీయ రాజులలో ఒకరైన ప్రతాప రుద్రుడు గోల్కొండలోని శ్రీ జగదాంబిక

ఆలయంలో బోనాల సమయంలో ప్రత్యేక పూజలు చేసినట్లు పెద్దలు చెబుతారు. ఆ తర్వాత వచ్చిన ముస్లిం నవాబులు సైతం ఇక్కడ పూజలు జరుపుకునేందుకు అనుమతి ఇచ్చారు.

హైదరాబాదులోని జగదాంబిక అమ్మవారి ఆలయం అతి పురాతనమైనదిగా ప్రసిద్ధి గాంచింది. అందుకే ఇక్కడే తొలి బోనాన్ని ప్రారంభిస్తారు. రెండో బోనం బల్కంపేట ఎల్లమ్మ గుడిలో, మూడో బోనం సికింద్రాబాదులోని ఉజ్జయిని మహంకాళి ఆలయంలో ఎత్తుతారు.

### * ఉజ్జయిని మహంకాళి చరిత్ర :

సికింద్రాబాదులోని ఉజ్జయిని మహంకాళి ఆలయానికి ఓ చరిత ఉంది. బ్రిటిష్ పాలన సమయంలో ఈ ప్రాంతానికి చెందిన సురటి అప్పయ్య అనే వ్యక్తి ఆంగ్లేయుల రాజ్యంలో చేరిన తర్వాత 1813వ సంవత్సరంలో మధ్యప్రదేశ్ లోని ఉజ్జయినికి బదిలీ అయ్యాడు. ఆ సమయంలో భాగ్యనగరంలో

ప్లేగు వ్యాధి బారిన కొన్ని వేల మంది చనిపోయారు. ఈ విషయం తెలుసుకున్న ఆయన సహోద్యోగులతో కలిసి ఉజ్జయిని అమ్మవారి ఆలయానికి వెళ్లి తమ ప్రాంత ప్రజలను రక్షించమని కోరుకున్నాడట. అక్కడ ఈ వ్యాధి తగ్గితే... ఈ ప్రాంతంలో ఉజ్జయిని అమ్మవారికి ఆలయం కట్టిస్తానని మొక్కుకున్నారు. ఆ తర్వాత 1815లో తను నగరానికి తిరిగొచ్చి అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించి, ఆలయ నిర్మాణాన్ని దగ్గరుండి పూర్తి చేయించారు. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం ఆషాఢ మాసంలో బోనాల పండుగ ఘనంగా జరుగుతోంది.

* ఆషాఢ మాసంలో కొత్త జంటలు కలుసుకోకుండా ఉండేందుకు గల కారణాలేంటో తెలుసా

* చివర్లో రంగంతో ముగింపు.

బోనాల జాతరలో చివరి రోజు ఓ మహిళ పచ్చి మట్టికుండ మీద నిలబడి భవిష్యవాణి చెబుతుంది.

పోన్య రంగం అంటారు. చివర్లో అంటే జూలై 16వ తేదీన అమ్మవారి విగ్రహాన్ని ఏనుగు మీద ఊరేగిం-పుగా తీసుకెళ్లి మూసీ నదిలో నిమజ్జనం చేస్తారు. దీంతో బోనాల సంబరాలు ముగుస్తాయి.

గమనిక :-

ఇక్కడ అందించిన సమాచారం, పరిహారాలన్ని మత విశ్వాసాలపై ఆధారపడి ఉన్నాయి. ఇది కేవలం ఊహల ఆధారంగా ఇవ్వబడింది. దీనికి సంబంధించి ఎలాంటి శాస్త్రీయ ఆధారాలు లేవు.

# బతుకమ్మ పండుగ చరిత్ర

# TGTWRDC
# [G]
# Khammam

# Project work
## Telugu

**Topic:-** "బతుకమ్మ పండుగ చరిత్ర"

**Acadamic year:-** 2023-2024

**Names & HT Numbers:-**

* M. Kavya - 645234119
* S. Srinithya - 645234118
* L. Maunika - 645234115
* M. Sravani - 645234116
* A. Chitti - 645234101
* B. Srilaxmi - 645234107
* S. Apurva - 645234117

ప్రాజెక్టు పని

## * బతుకమ్మ పండుగ చరిత్ర *

తెలంగాణ ప్రాంతాన్ని రాష్ట్రకూట రాజులు పరిపాలించే వారు. వారి వద్ద వేములవాడ చాళుక్యులు సామంతులుగా ఉండేవారు. చోళులకు, రాష్ట్రకూటులకు యుద్ధం జరిగినప్పుడు. ఈ చాళుక్యులు రాష్ట్రకూటులకు మద్దతుగా నిలిచారు. క్రీస్తు శకం 973లో ఈ చాళుక్య రాజైన తైలపుడు రాష్ట్రకూటులకు చివరి రాజుగా వ్యవహరించిన కర్కుడిని హతం చేసి చివరి కళ్యాణి చాళుక్య రాజ్యాన్ని నెలకొల్పాడు. ప్రస్తుత తెలంగాణ ప్రాంతాన్ని తైలపుడు రాజే పరిపాలించే వాడు. క్రీస్తు శకం 997లో తైలపుడు మరణించడంతో అతని కుమారుడైన సత్యాశ్రయుడు రాజ్య పీఠాన్ని అధిష్టించాడు. అప్పటి వేములవాడ ప్రస్తుత కరీంనగర్ రాజరాజేశ్వర ఆలయం ఉండేది.

ఆపదల్లో ఉండేవారికి రాజరాజేశ్వరి అండగా ఉంటుందని అప్పటి ప్రజలు నమ్మేవాడు. ప్రజలతోపాటు చోళ రాజు పరాంతక సుందర చోళ కూడా రాష్ట్రకూటుల నుంచి ఆపద తలెత్తినప్పుడు రాజరాజేశ్వరి భక్తుడిగా మారిపోయాడు. రాజరాజేశ్వరి తనను కాపాడిందని నమ్మిన పరాంతక సుందర చోళ తన కుమారుడికి

రాజరాజ అని నామకరణం చేశారు. ఆ రాజరాజ చో
ళుడు అని నామకరణం చేశారు. ఆ రాజరాజ చోళుడే
క్రీస్తు శకం 985 నుంచి 1014 వరకు రాజ్యాన్ని పరిపా
లించాడని చరిత్ర చెబుతుంది.

అతని కుమారుడైన రాజేంద్ర చోళ సత్యాశ్రయు
పై జరిపిన యుద్ధానికి సేనాధిపతిగా వ్యవహరించి విజయం
సాధించాడు.

ఆ విజయానికి గుర్తుగా రాజేశ్వరి ఆలయాన్ని కూల్చేసి
అందులోని భారీ శివలింగాన్ని తన తండ్రినికి
బహుమతిగా ఇచ్చాడు. తన కొడుకు ఇచ్చిన శివలింగం
కోసం క్రీస్తు శకం 1006లో ఏకంగా ఓ ఆలయ నిర్మాణాన్ని
చేపట్టాడు.

రాజరాజ చోళ. సా.శ 1010లో నిర్మాణం పూర్తయ్యాక
భారీ శివలింగాన్ని బృహదేశ్వరాలయంలో ప్రతిష్ఠించాడు.
తన రాజ్యంపై దాడి చేసి దోచుకున్న నాయకులలోనే
బృహదేశ్వరాలయ నిర్మాణాన్ని చేపట్టినప్పుడు
కూడా తెలుగు శిలాశాసనాల్లో చోళ రాజులు
చెప్పారు. ఇప్పటికి వేములవాడలోని భీమేశ్వరాలయ
శివలింగానికి, బృహదేశ్వరాలయంలోని శివలింగానికి

## * తొమ్మిది రోజుల బతుకమ్మ నైవేద్యాలు:-

9 రోజుల పాటు ప్రతి రోజూ ఒక రకమైన నైవేద్యం సమర్పిస్తారు. మొదటి ఎనిమిది రోజులు ఈ నైవేద్యం తయారీలో యువతీయువకులు పాల్గొంటారు. చివరి రోజున సద్దుల బతుకమ్మ అంటారు. ఈ రోజు మాత్రం నైవేద్యాన్ని మహిళలు తయారు చేస్తారు.

### 1. ఎంగిలి పూల బతుకమ్మ:-


మహా అమావాస్య రోజు బతుకమ్మ మొదటి రోజు వేడుక మొదలవుతుంది. తెలంగాణాలో దీన్ని పెత్రామస అని కూడా అంటారు. నువ్వులు, బియ్యం పిండి, నూకలు కలిపి నైవేద్యం తయారు చేస్తారు.



మధ్య సారూప్యతను చూడవచ్చు. వేములవాడ నుంచి నవ
లింగాల మధ్య సారూప్యతను చూడవచ్చు. వేములవాడ
నుంచి నవలింగాల్ని పార్వతి నుంచి వేరు చేసి
తంజావూరుకు తరలించినందుకు తెలంగాణ ప్రజల
మనసు కలచి వేసింది. బృహదమ్మ (పార్వతి) నుంచి
నవలింగాల్ని వేరు చేసినందుకుగాను, తమ దుఃఖాన్ని
చోళులకు తెలియచేస్తూ మేరూ పర్వతంలా పూలను
పేర్చి బతుకమ్మను అర్చించడం మొదలు పెట్టారు.
తెలంగాణ వాసులు. అలా ప్రతి ఏడాది బతుకమ్మను
అర్చించడం మొదలు పెట్టారు. తెలంగాణ వాసులు
అలా ప్రతి ఏడాది బతుకమ్మను జరపడం
ఆనవాయితీగా మార్చుకున్నారు. దాదాపు 1000 సంవ
త్సరాల నుంచి బతుకమ్మను తెలంగాణ వాసులు.
జరుపుకుంటున్నారు.
బతుకమ్మ పేరు కూడా బృహదమ్మ నుంచి వచ్చినదే.
బతుకమ్మ సందర్భంగా గౌరమ్మను పసుపు రంగ
పూలలో పేర్చి తొమ్మిది రోజులు పాటు ఆట పాటలాడి
పూలను నీటిలో వదులుతారు. శివుడు లేని
పార్వతి గురించి పాటలుగా పాడుతూ బతుకమ్మను
జరుపుకుంటున్నారు తెలంగాణ వాసులు.

## 2. అటుకుల బతుకమ్మ:-

ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నాడు చేస్తారు.
సప్పిడిపప్పు, బెల్లం, అటుకులతో నైవేద్యం తయారు చేసి
అమ్మవారికి సమర్పిస్తారు.




## 3. ముద్దపప్పు బతుకమ్మ:-

ముద్దపప్పు, పాలు, బెల్లంతో నైవేద్యం తయారు చేసి
సమర్పిస్తారు.



4. వెన్నముద్దల బతుకమ్మ:-

నానేసిన బియ్యం, పాలు, బెల్లం కలిపి నైవేద్యం చేస్తారు.




5. అట్ల బతుకమ్మ:-

అట్లు లేదా దోశ నైవేద్యంగా సమర్పిస్తారు.



* అలిగిన బతుకమ్మ :=

ఈ రోజు ఆశ్వయుజ పంచమి. నైవేద్యమేమీ సమర్పిస్తారు.




* వేపకాయల బతుకమ్మ :=

బియ్యం పిండిని బాగా వేయించి వేప పండ్లుగా తయారు చేసి నైవేద్యంగా సమర్పిస్తారు.



## నానే బియ్యం బతుకమ్మ :-

నువ్వులు, వెన్న లేదా నెయ్యి, బెల్లం కలిపి నైవేద్యం తయారు చేస్తారు.




## 9. సద్దుల బతుకమ్మ :-

ఆశ్వయుజ అష్టమి నాడు అదే రోజు దుర్గాష్టమిని జరుపుకుంటారు. ఐదురకాల నైవేద్యాలు తయారు చేస్తారు.



పెరుగన్నం, చింతపండు పులిహోర, నిమ్మకాయ అన్నం కొబ్బరన్నం, నువ్వులన్నం. తొమ్మిది రోజులు సమర్పించే నైవేద్యాలలో మొక్కజొన్నలు, జొన్నలు సజ్జలు, మినుములు, శనగలు, పెసర్లు, పల్లీలు, నువ్వులు గోధుమలు, బియ్యం, కాజు, బెల్లం, పాలు ఉపయోగిస్తారు.

తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగలో మొదటి రోజు బతుకమ్మను ఎంగిలి పూల బతుకమ్మ అని, చివరి రోజు బతుకమ్మను సద్దుల బతుకమ్మ అని అంటారు.

ఈ రోజుల్లో ఆడపడుచులు అందరూ అత్త వారింటి నుంచి కన్న వారింటికి చేరుకొని ఈ పువ్వుల పండుగ జరుపుకుంటారు. తొమ్మిది రోజులలో వీరు రోజూ బతుకమ్మలు చేసి, ప్రతి సాయంత్రం వాని చుట్టూ తిరుగుతూ ఆడుతారు. ఆ తరువాత దగ్గరలో ఉన్న చెరువులలో నిమజ్జనం చేస్తారు.

చివరి రోజు సాయంత్రం, పాటలు పాడుతూ ఆడపడుచులు అందరూ చక్కగా దుస్తులు

ఆభరణాలు ధరించి బతుకమ్మలను వాకిలిలో పేరుస్తారు. చుట్టు పక్కల ఉన్నవారు కూడా వారి బతుకమ్మలను ఇది అర్థంగా అవన్నీ వాటి చుట్టూ పెద్ద వలయాకారంలో చేరుతారు. ఐక్యత సోదరభావం, ప్రేమను కలిపి రంగరిస్తూ మానవ హారం ఏర్పరిచి పాటలు పాడుతారు. ఈ జానపద గీతాలు చుట్టూ పక్కలా ప్రతిధ్వనిస్తూ ప్రత్యేకమైన తెలంగాణా సంస్కృతిని ప్రతిబింబిస్తాయి.

చీకటి పడుతుంది అనగా, స్త్రీలందరూ ఈ బతుకమ్మలను తలపై పెట్టుకొని ఊరిలో ఉన్న పెద్ద చెరువుగాని, తటాకం వైపు గాని ఊరేగింపుగా బయలుదేరుతాయి. ఈ ఊరేగింపు అందరూ అలంకరించుకున్న స్త్రీలు, బతుకమ్మలతో అత్యంత సుందరంగా, వైభవోపేతంగా ఉంటుంది.

ఈ ఊరేగింపు కొనసాగినంత సేపూ, జానపద గీతాలతో వీధులు మారు మోగుతాయి.

జలాశయం చేరుకున్న తరువాత, ఆడుతూ నీటిలో జారవిడుస్తారు.

ఆ తరువాత "మలీద" (చక్కెర, రొట్టెలతో చేసినది) అనే తిండి వంటకాన్ని బంధు మిత్రులకు పంచి పెడతారు. ఆ తరువాత ఖాళీ తాంబాలంలో పాడుతూ బతుకమ్మను కీర్తిస్తూ ఇంటికి చేరుతారు. ఈ తొమ్మిది రోజులూ, ఈ పాటలన్నీ అర్ధరాత్రి వరకూ వీధులలో మారుమ్రోగుతూనే ఉంటాయి.

# జానపద
# కళారూపాలు

# TGTWRDC[G]

# Khammam

# Project work

## Telugu

TOPIC := జానపద కళారూపాలు

Acadamic year :- 2024-2025

Names & H.T Number :

* B. Anusha - 645232203
* K. Anjali - 645232223
* G. Amulya - 645232221
* K. Supriya - 645232224
* J. Sravani - 645232222
* E. Navyasri - 645232229

పేరు : B. అనూరాధ
గ్రూప్ : 3rd B.Com (CA)

(ప్రాజెక్ట్ పని)

## జానపద కళారూపాలు

జానపద సాహిత్యం ద్వారా జాతి సంస్కృతి తెలుస్తుంది. ఒక జాతి విజ్ఞానానికి ప్రతిరూపమైన ఆకారాలు జానపద కళలు అందిస్తాయి. తెలుగువారికి ప్రత్యేకమైన జానపద కళ వారసత్వం ఉన్నది. జానపద ప్రదర్శన కళలకు కళా వారసత్వం ఉన్నది. జానపద ప్రదర్శన కళలకు తెలుగుభూమిలో వందల ఏండ్ల చరిత్ర ఉంటుంది. వివిధ రకాల జానపద ప్రదర్శన కళలు తెలుగు నేలను సుసంపన్నం చేశాయి.

### ఒగ్గు కథ :

⟹ ఒగ్గు అనగా ప్రతిలేనటువంటి శివున్ని ప్రార్థించటం లేదా వేడుకోవటం అని అర్థం కలదు.

⟹ ఒగ్గు అంటే శివుని చేతిలోని 'ఢమరుకం' అని అర్థం.

⟹ ఒగ్గు కథను తెలంగాణ ప్రాంతంలోని గొల్ల, కురుమలు దేవతల పురాణగాథగా భావిస్తారు.

⟹ ఒగ్గు అనేది అచ్చమైన తెలంగాణ దేశీ పదం.

⟹ కురుమ కులమునకు చెందిన వారు ఈ ఒగ్గు కథను

- ప్రదర్శిస్తారు.

⇒ తెలంగాణలో అత్యంత ప్రాచుర్యంలో ఉన్న ఒగ్గు కథలు గొల్ల కుర్మలు.



ఒగ్గు కథ కళాకారులు




## శారదకాండ్రు

* తెలంగాణలో శారద కథగా పేరొందిన ఈ కళారూపం బుర్ర కథను పోలి ఉంటుంది.


* ఈ కళను ప్రదర్శించేవారు ఎక్కువగా వరంగల్లు జిల్లాలో - కలరు.

# తోలుబొమ్మలాటం

* తోలుబొమ్మలాటం ఒక పురాతన కళారూపం.

* తోలుబొమ్మలాటంలో తోలుతో చేసిన వివిధ బొమ్మలతో ఒక కథని వివరించేటి గానాలలో ప్రదర్శించేవారు.

* దీనిలో ప్రధానంగా అనుకరించేటి పురాతనమైన కావ్యాల్లో-ను, పురాణాల్లోను వర్ణించబడిన పాత్రల లక్షణాలు విశేషా-లను ప్రధానంగా చూపారు.



* ఒక తోలుబొమ్మ అనేది ఒక వ్యక్తి చేత కదిలించబడిన బొమ్మ సాధారణంగా పెద్ద ఒక ప్రదర్శన కోసం.

* ఈ బొమ్మ ఒక వ్యక్తి, జంతువు, వస్తువు లేదా నిజంగా ఏది కావచ్చు.

## చిందులు

* హిందూ కులానికి చెందిన ఉపకులం - చిందులు అంటారు.

* ఈ చిందులు భాగవతాన్ని నాటకీయ పద్ధతిలో ప్రదర్శిస్తా - రు.

* మాల కులంలో మాలదాసరులున్నట్లే, మాదిగ కులంలో చిందు - లని వారు ఒక తెగకు చెందినవారు.

* మాదిగ చిందులు ముఖ్యంగా ఎల్లమ్మ కథను గానం చేస్తూ చిందులు వేస్తారు.

* చిందులంటే మాల మాదిగ కులాల ప్రదర్శన వర్గానికి చెందిన వారిని - చిందులని పేర్కొన్నారు.

## కొప్పెల్లి

* ఇది ఒకటి ప్రాచీనమైన జానపద కళ.

* నృత్యం, గానం, వాద్యం, లయతో ఈ జానపద కళ ఎంతో రమ్యంగా ఉంటుంది.

* కోస్తా రాయలసీమల్లో - 'కొప్పులుంగ్లీ'గా ఈ కళను పిలుస్తారు.

## బుడబుక్కల వాళ్లు :-

* వీరు తెలంగాణ రాష్ట్రంలో సంచార జాతికి చెందినవారు.

* తెల్లవారుజామున విచిత్రమైన వేషధారణలో ఢమరుకము వాయిస్తుంటారు.

* వారు ఎక్కువగా జ్యోతిష్యము చెబుతూ, ఆశీస్సులు కోరుతూ యాచక వృత్తిలో ఉంటారు.

## పిచ్చుక కుంట్లు :-

* తెలంగాణ రాష్ట్రంలో వారు కూడా సంచారజాతికి చెందిన కళాకారులు.

* పిచ్చుక కుంట్ల కళాకారులు సత్యహరిశ్చంద్ర, మార్కండేయ ప్రహ్లాద, గంగా - గౌరి వంటి కథలు చెబుతారు.

* ఈ ప్రదర్శనలో నలుగురు కళాకారులు పాల్గొంటారు.

* ప్రధాన కథకుడు చేతిలో "పిచ్చుకకంటి" పెట్టుకొని కథను చెబితే మిగతా కళాకారులు వంతలు, వాద్యములు తాళాలు వాయించెదరు.

*. కాటిపాపలోడు ఉపయోగించే "దండాన్ని" కాటిప అంటారు. అందువల్ల వారికి కాటిపాపలోడు అని పేరు వచ్చింది.

## జోగాలు :

*. హరిజనులలో ఒక తెగకు సంబంధించిన వారే ఈ జోగువారు.

*. వారు సంబరాల సమయాల్లో, వేడుకలు ఉత్సవాలప్పుడే కాక తమ కులంవారెవరైన మరణించినప్పుడు కూడా డప్పులు వాయిస్తూ నృత్యం చేస్తూ పండుగలా దేవుళ్ళ వర్ణిస్తారు.



## "గంగిరెద్దులాట"

*. గంగిరెద్దులను ఆడించేవారు పొంగోళ్ళ కులానికి చెందినవారు.

*. ఒక గంగిరెద్దుతోపాటు ఇద్దరు వ్యక్తులుంటారు.

*. ఒకరు గంగిరెద్దును ఆడిస్తే, ఒక వ్యక్తి డోలు వాయిస్తాడు. మరొక వ్యక్తి సన్నాయి వాయిస్తాడు.

*. సాధారణంగా వీరు పండుగలు; దసరా, సంక్రాంతి నెలల్లో ఎక్కువగా ప్రదర్శిస్తారు.

## పేరిణి తాండవ నృత్యం:-

* ఇది వీరనాట్యం శైలికి చెందినది.

* ఈ నృత్యం చేసే కళాకారులు వీరావేశంతో నాట్యం చేస్తారు.

* ఈ నృత్యం కాకతీయుల కాలంలో ఎంతో ప్రాముఖ్యం పొందింది.

* కాకతీయులు పాలించిన కాలంలో వీరులైన సైనికులకు ప్రేరణ కలిగించేందుకు ఈ నృత్యము ఉపయోగించబడింది.

* పేరిణి నాట్యం పరిశోధన చేసి పునరుద్ధరించిన వారు నటరాజ రామకృష్ణ.

## తప్పెట గుళ్ళు

* తప్పెట గుళ్ళు కళారూపం, విజయనగరం మరియు విశాఖపట్టణం జిల్లాల్లో ఎక్కువగా ప్రదర్శించబడుతుంది.

* ఈ కళను ప్రదర్శించేవారు ముఖ్యంగా యాదవ కులానికి చెందినవారు.

* ఇప్పుడు మిగిలిన కులాలవారు కూడా కొందరు నేర్చుకొని చేస్తున్నారు.

* పూర్వకాలంలో గొర్రెలమందల కాపరుల మరియు గేదెల కాపరుల వానలకోసం గంగానమ్మను పూజిస్తూ చేయు ప్రత్యేక కార్యక్రమం గ్రామదేవత ఉత్సవాలను చేయు పెద్దపండుగా.



తప్పెటగుళ్ళు

* గంగానమ్మ పండుగ చైత్ర ఏకాదశి నుండి వైశాఖపౌర్ణమి చివరి వరకు జరుపుకుంటుంది.

* ఈ పండుగలకు గ్రామంలోని అందరు గ్రామస్థులు భక్తి శ్రద్ధలతో పాల్గొనెదరు.

* పండుగ రోజున గంగానమ్మ దేవత ఉత్సవిగ్రహాన్ని ఉత్సవం చేసి ప్రదేశానికి తీసికొని వచ్చెదరు.

* వీరు గ్రామంలో తెల్లవార్లూ జరుపు ఉత్సవంలో పాల్గొని వారి విద్యను ప్రదర్శించి గ్రామస్థులకు అలరిస్తారు.

## ఆసాదులు :-

* సింధుకులానికి చెందిన ఉపకులమే - ఆసాదులు అంటా - రు.

* ఈ ఆసాదులు ఎల్లమ్మవార్లను అందరికీ [illegible] ప్రదర్శిస్తారు.

* మాల కులంలో మాలదాసర్లున్నట్లు మాదిగ కులంలో ఆసాదులని వారు ఒక తెగకు చెందినవారు.

* మాదిగ ఆసాదుల ముఖ్యంగా ఎల్లమ్మ కథను గానం చేస్తూ చిందులు వేస్తారు.

* మాదిగ ఆసాదులు ముఖ్యంగా ఎల్లమ్మ కథను గానం చేస్తారు.

* ఆసాదులంటే మాల మాదిగ కులాల పూజారి వర్గానికి చెందిన వారిని - [illegible] పిలుస్తారు.

## యానాది భాగవతం:-

* వీరు చెంచులక్ష్మి కథను ఎంతో రమ్యంగా చెబుతారు.

* యానాది భాగవతాన్ని "సుబ్బాయిల భాగవతం" పిలుస్తారు.

## ధింసా నృత్యం:-

* ధింసా అనే నృత్యరూపం తెలంగాణ రాష్ట్రంలో అధిక ప్రాచుర్యంలో ఉంది.

* ఇది ముఖ్యంగా శ్రమ జీవుల నృత్యరూపం.

* ధింసా నృత్యం ముస్తాబులు చేసుకుని వెళ్లి పండుగకు సంబంధించినది - సాంప్రదాయ ఆభరణాలతో వెళ్తారు.

* స్త్రీలు పొడుగ్గా చుట్టుకొని ఒకరికి దగ్గరగా ఉన్న - ధింసా నృత్యాన్ని పురుషులు నంది ఢోలు వాయిద్యాలతో చేస్తున్నారు.

## కోలాటం:

* కోలాటం అనేది మనదేశంలో అన్ని ప్రాంతాలలో వుండే ఒక రూపంగా ప్రదర్శింపబడుతుంది.

* స్త్రీ, పురుషులు ఇరువురు ప్రదర్శించడానికి అనువైన నృత్యరూపం కోలాటం.

## గొరవయ్యల నృత్యం :-

కురుమ వంశస్థుల ఈ నృత్యాన్ని చేస్తారు.

* వీర శైవమతానికి చెందిన ఈ నృత్య కళాకారులు చేతి కంబళాలను ధరించి గొరవయ్యల లాగా అలంకరించి - ఒకరిని గజ్జెకు కట్టి ఢమరుకనాదం చేస్తూ తిరుగుతారు.

## లంబాడి నృత్యం :-

* వివాహాల్లో, కోతలు గంటా గజ్జెల వ్యవసాయ పనుల్లో అలసటను మరచిపోవడానికి చేసే నృత్యం - లంబాడి నృత్యం.

* తెలంగాణా ప్రాంతంలో పల్లెల్లో జాతరలు, పండుగల సందర్భాలలో ఎక్కువగా ప్రదర్శిస్తారు.

## కళాకారులు :-

ఒగ్గు కథ (పద్మశ్రీ పురస్కారం) (కేంద్ర సంగీత నాటక) గ్రహీతలు కళాకారులు - మిద్దె రాములు (కరీంనగర్) చుక్క సత్తయ్య (జనగాం).

## నెమలి నృత్యం :-

ఖమ్మం జిల్లా ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే తెలుగు వీలకు కోయిజాతులు ధరించి చేసే నృత్యమే "మయూరి"



నెమలినృత్యం

## డప్పు నాట్యం :-

* తెలంగాణ రాష్ట్రానికి పరిమితమైన రిసివత్తూ నాట్యం.
* 15 – 20 మంది గల నాట్యబృందం కాళ్లకు గజ్జెలు కట్టి డప్పులను వాయిస్తూ నాట్యం చేస్తారు.





బండారు (పసుపు) తో గంట , పట్నం
వేసాక ఒగ్గుకలకారులు ఒగ్గుకథ చెప్పుతూ
దేవునికి జోల పాడుతారు, తర్వాత
ప్రసాదం సమర్పించే సమయానికి దేవునికి
మేలుకోలేపే డానికి ఈ గంటని వాడుతారు.

## చిందు భాగోతం :-

* మాదిగ కులస్థుపై ఆధారపడిన ఒకటి వారి ప్రదర్శిస్తా-రు.

* చిందు భాగవతులు ఎల్లమ్మను ఆరాధ్య దైవంగా కొలుస్తా-రు.

* 18 మంది కళాకారులుండే ఈ ప్రదర్శన ఎల్లమ్మ కథనంతో ప్రారంభమౌతుంది.

* చిందు భాగవతం పాటలను హస్తంగా పరిచయం చేసిన బుర్రకథ పాటలే ముఖ్యమైనవి.

*. పాలకి కొల్లితో చేసిన నగల్ని ధరించి ఏదైనా పండ-కిం వారి వేడుకగా చేసుకుంటారు.

*. తెలంగాణ రాష్ట్రంలోని నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, మెదక్, మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాల్లో ఎండు భూభాగాల-లో ప్రదేశాలలో కేంద్రాలు కలవు.